# సన్నబియ్యం .. సంబురం

పరిగిలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

పరిగి, అక్టోబర్ 15 : సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించారని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.సురేందర్, పార్టీ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ఆదివారం పరిగిలో బీఆర్ఎస్ నేతలు పటాకులు కాల్చి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్ల రేషన్‌కార్డులు ఉన్న వారందరికీ బీమా సదుపాయం కల్పించడం, ఆసరా పింఛన్లు, రైతుబంధు పెంపు, రూ.400కే వంట గ్యాస్ సిలిండర్ అందజేత వంటి అనేక కార్యక్రమాలు మేనిఫెస్టోలో పొందుపరిచారని అన్నారు. పరిగిలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎం. సంతోష్, నాయకులు బి.రవికుమార్, గౌస్‌పాషా, తాహెర్‌అలీ, ఆసిఫ్ పాల్గొన్నారు.

## మేనిఫెస్టో విడుదల.. అన్ని వర్గాలకు లబ్ధి..

### ఉమ్మడి జిల్లాలో మిన్నంటిన సంబురాలు

### పటాకులు కాల్చి.. స్వీట్లు పంచిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, జనం

### పలు చోట్ల సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు

**సాధారణ ఎన్నికలు సమీపిస్తుండంతో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ ఇప్పటికే ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించగా, ఆదివారం ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలను చేర్చారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం, రూ.400లకే సబ్సిడీ గ్యాస్‌తో పాటు పింఛన్లను పెంపు తదితర సంక్షేమ పథకాలపై హామీ ఇవ్వడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పటాకులు కాల్చి, మిఠాయిలు తినిపించుకొన్నారు. అనంతరం పలుచోట్ల సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.**

**- న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ 15 అక్టోబర్**

## సబ్బండ వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

### కడ్తాల్ పట్టణంలో బీఆర్ఎస్ నేతల సంబురాలు

కడ్తాల్, అక్టోబర్ 15: ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కంబాల పరమేశ్, జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిన సందర్భంగా, ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేసి, పెద్ద ఎత్తున పటాకులు కాల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తిలో అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నాస్‌పల్లి నుంచి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రచారం ప్రారంభంకానున్నదని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, రైతుబంధు సమితి మండల, గ్రామాధ్యక్షులు వీరయ్య, నర్సింహ, ఎంపీటీసీ ప్రియ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్‌యాదవ్, యూత్ అధ్యక్షుడు ఇర్షాద్, కృష్ణ, నాయకులు రమేశ్, మహేశ్, రాజు, రామచంద్రయ్య, సత్యం, నరేశ్‌గౌడ్, అంజి, పాండు, శ్రీను పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

సీఎం కేసీఆర్ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేస్తున్న జడ్పీటీసీ అనురాధ

ఆమనగల్లు, అక్టోబర్ 15 : సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని మరో మారు అధికారంలోకి తీసుకువస్తాయని జిల్లా సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జడ్పీటీసీ నేనావత్ అనురాధ అన్నారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి జడ్పీటీసీ అనురాధ స్థానిక నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, కార్యనిర్వాహక అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, మాజీ వార్డు సభ్యుడు జంతుక అల్లాజీ, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, సాయిలు, బాలస్వామి, యువజన విభాగం నాయకులు వెంకటేశ్, మల్లేశ్, భాస్కర్, రమేశ్‌నాయక్, ఆనంద్, గణేశ్, శేఖర్, దేవేందర్, హరిప్రసాద్, మహేశ్, రాంబాబు, యాదగిరి, మహేశ్, గణేశ్, శ్రీను ఉన్నారు.

## తలకొండపల్లిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

తలకొండపల్లి, అక్టోబర్ 15 : ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తుండగా, నూతనంగా మేనిఫెస్టో విడుదల చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్ అన్నారు. ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఆమనగల్లు- షాద్‌నగర్ ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో దశరథ్‌నాయక్, నాయకులు జ్యోతయ్య, స్వామిగౌడ్, వెంకటేశ మల్లేశ్, సజ్జూపాషా, కుమార్, రమేశ్, యాదయ్య, విఠల్, వెంకటాచారి, తిరుపతి, చంద్రయ్య, మధు, శ్రీనివాస్, నర్సింహ, పర్వతాలు, శంకర్, రాములు, అంజయ్య పాల్గొన్నారు.

## మంచాల మండల కేంద్రంలో..

మంచాల, అక్టోబర్ 15 : ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం విడుదల చేసిన బీఆర్ఎస్ మేనిఫెస్టో సందర్భంగా మంచాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రధాన చౌరస్తాలో పటాకులు కాల్చి స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చీరాల రమేశ్, చంద్రయ్య, ఎంపీపీ నర్మద, పుల్లారెడ్డి, ఎండీ జానీపాషా, జంబుల కిషన్‌రెడ్డి, రవి, సుకన్య, బద్రినాథ్‌గుప్తా, విజయ్, ప్రభాకర్, మహేందర్, జంగయ్య, వినోద్, రాము, పరమేశ్, బాల్‌రాజ్, రాజూనాయక్ పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో హోరెత్తిన సంబురాలు

వికారాబాద్, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని, ఈ మేనిఫెస్టోతో పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మేనిఫెస్టో విడుదల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రూ.400లకు గ్యాస్ సిలిండర్ ఇస్తానడంతో ప్రజలకు మరింత చేయూత అందుతుందన్నారు. దివ్యాంగులకు రూ.6వేల పింఛన్, వృద్ధులు, వితంతువులకు రూ.5వేల పింఛన్ ఇస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## పటాకులు పేల్చి..

మర్పల్లి, అక్టోబర్ 15 : మండలంలోని కోట్‌మర్పల్లి, దార్గులపల్లి, దామస్తాపూర్ తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎసస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు విజయలక్ష్మీరాచయ్య, జైపాల్‌రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

**తుర్కయాంజాల్ చౌరస్తాలో..**

తుర్కయాంజాల్ : రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను సీఎం కేసీఆర్ విడుదల చేశారని డీసీసీబీ వైస్‌చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఆదివారం మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చౌరస్తాలో పటాకులు కాల్చి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సంబురాల్లో పాల్గొన్న సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో రూపొందించారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మర్పల్లి : దామస్తాపూర్‌లో..

మర్పల్లి : కోట్‌మర్పల్లిలో..

## అన్ని వర్గాలకు ప్రభుత్వం పెద్దపీట

బడంగ్‌పేట్, అక్టోబర్ 15 : రాష్ట్ర ప్రజలు హర్షించే విధంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించారని మీర్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్కల కామేశ్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదలైన సందర్భంగా ఆర్కల కామేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మీర్‌పేట్ స్వాగత్‌గ్రాండ్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పటాకులు కాలుస్తూ సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ఆసరా పెన్షన్లు, దివ్యాంగులకు పెన్షన్ పెంచనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు గుబులు మొదలైందన్నారు. కార్యక్రమంలో ఆండాళుఅంజయ్య, మాధవి, అనిల్, సుదర్శన్, దయానంద్ ముదిరాజ్, గోపీయాదవ్, సుమలత, శేఖర యాదగిరిరెడ్డి, గోపాల్ రెడ్డి, లక్ష్మణ్, అవినాష్, నర్సింహ, రామకృష్ణ, విష్ణుష్, శివ పాల్గొన్నారు.

సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు